నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట





పెద్దమునగల్‌చేడ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# మోసపు మాటలతో గద్దెనెక్కారు

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట,(అడ్డాకుల), ఫిబ్రవరి 12 : కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపు మాటలతో గద్దెను ఎక్కారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలంలోని పెద్దమునగల్‌చేడ్‌లో మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అక్కడే రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం పథకాల అమలు పేరుతో ప్రజలను మభ్యపెట్టడానికి మరో కొత్త మోసానికి తెర లేపుతున్నారని ఆరోపించారు. ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని అస్యతాలతో ప్రజల ముందుకు వెళ్లాలని పథకాలు రచిస్తున్నట్లు చెప్పారు. అందుకని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీయే అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. అందుకు గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఉం టూ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

భూత్పూర్, ఫిబ్రవరి 12 : త్వరలోనే జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భూత్పూర్‌లో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా రైతు బంధు, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, ప్రతి మహిళకు రూ.2,500, వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు తదితర విషయాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు సూచించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, నర్సింహాగౌడ్, వెంకటయ్య, ఫసియొద్దీన్, శేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు బాలస్వామి, సురేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దమునగల్‌చేడ్ సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ముగ్గురు ఎస్సైల బదిలీ

మహబూబ్‌నగర్ , ఫిబ్రవరి 12 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముగ్గురు ఎస్సైలను బదిలీలు చేస్తూ జోగుళాంబ జోన్-7 డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి సోమవారం బదిలీ కాగా ఆయన స్థానంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కమలాకర్‌ను నియమించారు. కొన్ని రోజుల కిందట బాలానగర్ ఎస్సై తిరుపాజీని బదిలీ చేసి ఆయన స్థానంలో లెనిన్‌గౌడ్‌ను నియమించారు. తాజాగా డీఐజీ ఎల్ఎస్ చౌహన్ రాజాపూర్ ఎస్సై కేతావత్ రవిని వీఆర్‌కు బదిలీ చేసి, జడ్చర్లలోని ఎం.శివానందంను రాజాపూర్ ఎస్సైగా నియమించా రు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌లో ఉన్న విజయభాస్కర్‌ను జడ్చర్ల ఎస్సై వన్‌గా నియమించారు.

# పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి


- ఉదండాపూర్‌లో భూనిర్వాసితుల ఆందోళన
- ప్రాజెక్టు కట్టపై ధర్నా

జడ్చర్ల, ఫిబ్రవరి 12 : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉదండాపూర్ గ్రామం వద్ద రిజర్వాయర్‌లో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీని వెంటనే ఇవ్వాలని భూనిర్వాసితులు బుధవారం ఉదండాపూర్ ప్రాజెక్టు కట్టపై ఆందోళనకు దిగారు. ప్రాజెక్టు వద్ద పనులను అడ్డుకొని కట్టపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉదండాపూర్ గ్రామం వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం ఉదండాపూర్, వల్లూరు గ్రామాలతోపాటు తండాలకు చెందిన భూములను తీసుకున్నారన్నారు. అదేవిధంగా ప్రాజెక్టులో ఉదండాపూర్, వల్లూరు గ్రామాలు ముంపునకు గురవుతుండటంతో రెండుగ్రామాల వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం సర్వే కూడా నిర్వహించింది. కానీ ఇప్పటివరకు పరిహారం చెల్లించడంలేదని వారు వాపోయారు. అదేవిధంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరిహారాన్ని రూ.25 లక్షలకు పెంచి ఇప్పిస్తామని హామీ ఇచ్చి నేటికి వరకు హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరునెలల కిందట మంత్రులు ఉదండాపూర్ ప్రాజెక్టును పరిశీలించడానికి వచ్చిన సమయంలో నిర్వాసితులు పరిహారం పెంచి ఇవ్వాలని వారికి వినతి ఇచ్చామని, వారు వచ్చి ఆరునెలలు గడుస్తున్నా నేటికీ పునరావాసం కల్పించడంలేదని, పరిహారానికి సంబంధించి ప్యాకేజీలను కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఇటీవల కలెక్టర్‌ను కలిసిన నిర్వాసితులు తమకు న్యాయం జరగలేదని, అందుకోసమే తాము ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పునరావాస ప్యాకేజీని పెంచి పరిహారాన్ని త్వరగా ఇవ్వాలని లేదంటే గురువారం నుంచి కట్టపై ధర్నా చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల పోలీసులు కట్టపైకి చేరుకొని నిర్వాసితులతో మాట్లాడారు. గురువారం కలెక్టర్‌తో మిమ్మల్ని మాట్లాడిస్తామని తెలుపడంతో ధర్నాను విరమించారు.



ఉదండాపూర్ రిజర్వాయర్ కట్టపై ఆందోళన చేస్తున్న భూ నిర్వాసితులు

- పరేషాన్‌లో వేరుశనగ రైతులు
- అంతంతే మద్దతు ధర
- గతేడాది రూ.9 వేలకు పైచిలుకు ఉంటే ఈసారి కేవలం రూ.7 వేల ధర మాత్రమే..



- రైతుభరోసా అందక సేట్ల వద్ద అప్పులు
- ఈ సారి రైతుకు అచ్చిరాని పంట
- యాసంగిలో నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో సాగు



# దిగుబడి రాక ధర లేక..

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12 : ఈ ఏడాది వేరుశనగ రైతులకు భంగపాటు తప్పలేదు. యాసంగి సీజన్‌లో పంట సాగైనా దిగుబడి ఆశిం చిన స్థాయిలో రాలేదు. వచ్చిన కొద్దిపాటి దిగు బడికి ధరల్లేక నష్టాలపాలయ్యారు. తెగుళ్ల బారి నుంచి గట్టెక్కినా ఏదో విధంగా.. కొద్దో.. గొప్పో పండించిన పంటకు సైతం మద్దతు ధర దక్క లే దు. పెట్టుబడులు ఎల్లక దిగాలు చెందారు. వర్షా కాలంలో రైతులు సా గు చేసిన పంట చేతికి వచ్చే సమయానికి అతి వృష్టి లేదా.. అనావృష్టి కారణంగా, వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగానే కానీ దిగుబడిని పొందలేకపోయారు. ఈ యాసంగి పంటతోనైనా సరైనది గుబడి పొంది.. అనుకూలమైన ధర వస్తుందని ఆశ పడిన రైతులకు అడియాశలే మిగిలాయి. చేతికి వచ్చిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయిస్తే పెట్టుబడి ఖర్చులు రావడం లేదు. రైతు కష్టాన్ని ఓర్చుకొని పక్కన పెట్టినా పంట పండించేందుకు చేసిన ఖర్చులు పోను రైతుకు మిగిలింది లేదు. రాత్రింబవళ్లు కష్టించి కంటికి రెప్పలా కాపాడుకున్న పంట దిగుబడి రాక అప్పుల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటను మార్కెట్‌కు తెస్తే సరైన ధర లేక, పెట్టుబడి ఖర్చులు ఎల్లక ఆర్థికంగా కష్టాలు పడుతున్నారు.

**యాసంగిలో 1.20 లక్షల ఎకరాల్లో..**

ఈ యాసంగిలో నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.20 లక్షలకుపైగా వేరుశనగ పంట సాగైంది. వేసిన చోట్ల దిగుబడి లేక పలువురు రైతులు దిగాలు చెందుతున్నారు. ఓవైపు పంట దిగుబడి రాక.. మరోవైపు సరైన మద్దతు ధర అందక నిరాశతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. క్వింటాలుకు 5 నుంచి 6 వేలు మధ్యలోనే ధర పలకడంతో రైతులు దిగుబడి వచ్చిన కొద్దిపాటి పంటలను సైతం ఏదో ఒక ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో కనీసం 8 నుంచి 9 వేలకుపై చిలుకుగా ఉన్న పల్లీ ధరలు ఈసారి పూర్తిగా తగ్గిపోయాయి. ఈసారి గరిష్ఠ ధర కేవలం రూ.7 వేలు దాటలేదంటే రైతుకు ఎంత మాత్రం గిట్టుబాటు కాలేదన్నది అర్థ మవుతోంది. ఇదేకాక ప్రతిసారి మాదిరి ఈసారి మార్కెట్లలోనూ రైతులకు అన్యాయం జరు గుతోంది. తేమ, తరుగు పేరుతో రైతులకు నష్టా న్ని చేకూరుస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఒక్కో బస్తాలో 30 కిలోల చొప్పున నింపు తున్న క్రమంలో.. ప్రతి బస్తాలో దాదాపు అర్ధ కిలో పల్లీలు తరుగు పేరుతో ఎక్కువ తూకం వేస్తూ వ్యాపారులు మోసం చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత మోసం జరుగుతున్నా పెట్టుబడి ఖర్చులకు సేట్లనే నమ్ముకొని పిండి సంచులు, ఇతర మందులు, పెట్టు బడి ఖర్చులు తీసుకోవడంతో విధిలేని పరిస్థితుల్లో పెట్టుబడి సాయం చేసిన వ్యాపారుల కే పంటను అమ్ము కోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

- అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి
- వేరుశనగ పంటకు మద్దతు ధర లేక కర్షకన్న ఆందోళన

### పెట్టుబడి ఖర్చులు ఎల్లలే..

మూడు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశా.. పెట్టుబడి ఖర్చులు కూడా ఎల్లలేదు. కష్టంపోనూ.. అన్ని ఖర్చులు తీసేసినా.. ఎంతో కొంత లాభం వస్తుందనుకున్నా.. కానీ పూర్తిగా దిగుబడి రాలేదు. మార్కెట్‌లో మద్దతు ధర కూడా అంతంతగానే ఉన్నది. గతంలో దిగుబడితోపాటు రూ.8 వేల నుంచి రూ.9 వేల వరకు క్వింటాకు ధర ఉండేది. ఈసారి రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు మాత్రమే దక్కింది. నేను చేసిన కష్టం ఒట్టిగనే పోయింది. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించి ఉంటే సేట్లతో కాకుండా పంటను కాపాడుకునేందుకు పిండి సంచులు, మందులు బయట తెచ్చుకునేటోళ్లం.



- వెంకటయ్య, రైతు, నాగర్‌కర్నూల్ జిల్లా

# పల్లీ రైతు దగా!

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 12 : రైతులు పగలన, రాత్రనక ఆరుగాలం ఇంటిల్లిపాది శ్రమించి పండించిన వేరుశనగ పంటకు సరైన ధర లభించగా వ్యాపారస్తులు, కమీషన్ ఏజెంట్ల చేత్తుల్లో దగాపడుతున్నాడు. నెలరోజుల నుంచి అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాల నుంచి వ్యవసాయ మార్కెట్‌కు అధికంగా రైతులు వేరుశనగ అమ్మకానికి బారులుదీరారు. రోజుకు వందల సంఖ్యలో వస్తుండడంతో అమ్ముకోవడానికి స్థలంలేని పరిస్థితి ఏర్పడుతుంది. రైతుకు మద్దతు ధర రావాలని కేంద్ర ప్రభుత్వం 2016లోనే (జాతీయ వ్యవసాయ మార్కెట్ )ఈ నామ్ పథకాన్ని దేశంలోని అన్ని వ్యవసాయ మార్కెట్‌ల్లో అమలులోకి తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా పండించిన పంటకు మద్దతుధర వచ్చే అవకాశం ఉన్నా ..ఈ పథకం నామమాత్రంగానే అమలవుతుందని చెప్పవచ్చు. సంబంధిత అధికారులు రైతులకు ఈనామ్ పథకంపై సరైన అవగాహన కల్పించపోవడంతో నామమాత్రంగా అమలు చేసి మమా అనిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పంట అమ్మకానికి మూడురోజులు సమయం పట్టడంతో రైతులు, వ్యాపారులు అక్కడి కమీషన్ ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 16 వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఇదే పరిస్థితి నెలకొన్నది. వీటిలో పెద్ద మార్కెట్లు మహబూబ్‌నగర్, జడ్చర్ల (బాదేపల్లి), గద్వాల, (వనపర్తిరోడ్ మదనపురం) ఉండగా మిగతావి నారాయణపేట, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, దేవరకద్ర, కల్వకుర్తి, మక్తల్, ఆత్మకూర్ యార్డుల్లో ఈ నామ్ పథకాన్ని ప్రవేశపెట్టినా నిర్వహణ అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. సాధారణంగా మార్కెట్‌లో ఉదయం 11గంటలకు వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు రైతులు నిల్వచేసిన పంటల రాశుల వద్దకు వచ్చి పంటను పరిశీలించి ధరను నిశ్చయించుకొని మధ్యాహ్నం తర్వాత మార్కెట్ అధికారులకు తెలియజేస్తారు. అధికారులు రెండు గంటల తర్వాత రేట్లను ప్రకటించి బీట్ పూర్తయిందని పంటను తూకం చేయడానికి నిర్ణయిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. మార్కెట్‌కు అధికంగా సరుకు రావడంతో రెండు, మూడు రోజులు తూకం చేయించడానికి పడుతుందని పగలు, రాత్రి పంటలను కాపాడుకోవడానికి నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈనామ్ పథకంలో పేర్కొన్న విధంగా రైతులు తెచ్చిన పంట ఉత్పత్తుల నాణ్యతను పరీక్షించి గ్రేడింగ్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి కానీ ఇక్కడ వందల మంది రైతులు పంటలు తీసుకొచ్చినా అందులో పదుల సంఖ్యలో గ్రేడింగ్ తీసి ఈ నామ్ పథకాన్ని నామమాత్రంగా అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో సరుకు నాణ్యతను చూసుకొని వివిధ ప్రాంతాల్లోని వ్యాపారులు ధరను నిర్ణయించాల్సి ఉన్నా అచ్చంపేట మార్కెట్‌లో వ్యాపారస్తులు, కమీషన్ ఏజెంట్లు మార్కెట్ అధికారులతో కుమ్మక్కై బయటి వ్యాపారులను కొనుగోలు చేయకుండా కట్టడి చేస్తూ మార్కెట్‌లో మేమే పంట ఉత్పత్తులను కొంటాం అని హుకూం జారీ చేసి రైతులను నిలువునా దోచేస్తున్నారు.ఆన్‌లైన్‌లో ధర చూసుకున్న రైతు తనకు ఎక్కువ ధర పెట్టే వ్యాపారి అందుబాటులో లేకపోవడంతో తక్కువ ధర ఇచ్చే వ్యాపారికి సరుకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీరా సరుకు తూకం చేసేటప్పటి 25కిలోల తూకానికి బదులుగా బస్తాను కలుపుకొని 26కిలోల 500గ్రాములు తూకం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. 106 బస్తాలు వేరుశనగ పంట మార్కెట్‌కు తీసుకురాగా కమీషన్ ఏజెంట్ 25 కిలోల భర్తీకి బదులుగా 26కిలోల 500 గ్రాములు తూకం చేశారని సింగారం గ్రామానికి చెందిన రైతు జర్పుల రవీందర్ వాపోయాడు. తన ఒక్కడి వద్దే 106కిలోలు అదనంగా దోచుకున్నారన్నారు. క్వింటాకు రూ. 6,627 ధర పలికిందని, తాను 5 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు క్వింటాకు రూ.14వేలు కొనుగోలు చేయగా దిగుబడి తక్కువ రాగా రేటు కూడా సగానికి కంటే తక్కువ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట అమ్మేశాక మార్కెట్ తక్‌పట్టీలలో పంట అమ్మకం , ఖర్చులు, కమిషన్, హామాలీ తదితర వివరాలు అందించాల్సి ఉండగా అవేమి కాకుండా కమిషన్ ఏజెంట్ తెల్ల కాగితంపై లెక్క చేసి డబ్బులు పడి రోజులకు ఇస్తానని రైతులను పంపిస్తున్నారు. తక్షణం కావలంటే మూడు శాతంతో క్యాష్ కటింగ్‌తో అందిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పల్లీ పంటకు రేట్లు ఎక్కువగా ఉన్నా ఉమ్మడి జిల్లాలో వ్యాపారస్తులు కమీషన్ ఏజెంట్లు ,అధికారులతో కుమ్మకై వ్యాపారులు, ఏజెంట్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి లాభాలు పొందుతున్నారు.



వేరుశనగ ఆవుటాన్‌లో బేధాలు



అచ్చంపేట మార్కెట్‌లో వేరుశనగ తూకం కాకపోవడంతో పడిగాపులు కాస్తున్న రైతులు

- అమలు కాని ఈనామ్ పథకం
- అవగాహన కల్పించని అధికారులు
- ఏజెంట్లను ఆశ్రయిస్తున్న రైతన్నలు

# ఎంపీ, ఎమ్మెల్యేలకు చుక్కెదురు



ఎంపీ మల్లు రవి వాహనాన్ని అడ్డుకుంటున్న రైతులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం బుధవారం మాడ్గుల మండలానికి వచ్చిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డికి చుక్కెదురైంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎందుకొచ్చారని మండలవాసులు నిలదీశారు. ఫ్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. సమాధానాలు చెప్పకుండా తిరిగి వెళ్తున్న ప్రజాప్రతినిధుల వాహనాలు అడ్డుకున్నారు. చివరకు పోలీసుల జోక్యం తో సదరు ప్రజాప్రతినిధులు తిరుగుము ఖం పట్టే పరిస్థితి ఏర్పడింది.

**ఇర్విన్, అందుగుల గ్రామాల్లో..**

అభివృద్ధి పనుల శంకుస్థాపనల కోసం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఇర్విన్ గ్రామానికి రాగానే గ్రామస్తులు ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రం చేస్తానని హామీ ఇచ్చారు..హామీ ఏమైందంటూ నినాదాలు చేశారు. ఇర్విన్ మండలకేంద్రం ఏర్పాటు చేయాలని, ఇర్విన్ రిజర్వాయర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫ్లకార్డులతో ప్రజాప్రతినిధులు వాహనాలు చుట్టుముట్టారు. ఎన్నికల ముందు హామీల స్వర్గం చూపి, ఎన్నికలయ్యాక హామీల ఊసే లేకుండా మమ్మల్ని నరకయాతకు గురిచేస్తారా అంటూ ఇర్విన్ వాసులు మండిపడ్డారు. అందుగుల గ్రామంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేలకు ఇదే పరిస్థితి ఎదురైంది. ఎంపీ ఎమ్మెల్యేలు గ్రామానికి రాగానే వా రి వాహనాలను గ్రామస్తులు చుట్టుముట్టారు. అందుగుల వాగుపై వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వంతెన ఏమైందని గ్రామస్తులు నీలదిశారు. వంతెన లేక చుట్టు తిరిగి పోవాల్సి వస్తుందని, ఒకసారి వాగును పరిశీలించాలని గ్రామస్తులు ఎంపీ, ఎమ్మెల్యేను కోరారు. వారు సరేనని కొంతం దూరం వచ్చి, వాగుచూడకుండానే తిరుగుముఖం పట్టడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల వాహనాలను అడ్డుకున్నారు. రైతు భరోసా, రుణమాఫీ ఏయా యే..హామీలు నేరవేర్చాలని అడిగితే త ప్పించుకుపోతారా అంటూ మండిపడ్డారు. చివరకు పోలీసులు గ్రామస్తులను పక్కకు పంపించి ప్రజాప్రతినిధులు వా హనాలను పంపించివేశారు. ఎన్నికలకు ముందు ఓడ మల్లన్న.. ఎన్నికలయ్యాక బోడ మల్లన్న అంటూ తప్పించుకు తిరిగే కాలం పోయిందని గ్రామస్తులు అనడం కొసమెరుపు

# జేఈఈ మెయిన్స్ 'ప్రతిభ' విద్యార్థులకు సన్మానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : జేఈఈ మెయిన్స్ 2025 మొదటి దఫా ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పూలబొకేలు అందజేసి అభినందించారు. బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కే.మంజులాదేవి, వీ.లక్ష్మారెడ్డి, కే. విష్ణువర్ధన్‌రెడ్డి, కే.జనార్దన్‌రెడ్డి, జీ.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్. వెంకట్రామయ్య, ఎస్.వెంకట్‌రెడ్డి, ఎం.కృష్ణయ్య, అధ్యాపకులు అభినందించారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు

# కాకతీయుల కళాఖండాలను కాపాడుకోవాలి

- శ్రీపురంలో శిలలను పరిశీలించిన పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12 : కాకతీయుల కళాఖండాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. శిథిలమైన కాకతీయ శిలలను బుధవారం ఆయన పరిశీలించారు. వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్ సమాచారం మేరకు ఆయన నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో వెలిసిన రంగనాయకస్వామి ఆలయ ప్రాంగణం వెలుపల శిథిలావస్థలో ఉన్న కాకతీయుల నాటి శిలలను పరిశీలించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, బడే సాయికిరణ్‌రెడ్డి, తెలుగు ఎల్లయ్య ఉన్నారు.



కాకతీయుల నాటి శిలలను పరిశీలిస్తున్న శివనాగిరెడ్డి